వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 297
సోమవారం | 10 జూన్ 2024 | పేజీలు : 08 | వెల రూ. 5



8 లో..

# చెరువులో వింత ఘటన

అనుమానాస్పద స్థితిలో నీటిలో తేలిన వ్యక్తి

అవాక్కైన జనం



8లో

## ఆక్రమణలు తొలగించండి

కలెక్టర్‌కు జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ వినతి

చర్యలకు ఆదేశించిన సిక్తా పట్నాయక్



2లో..

## శిథిలావస్థలో గ్రంథాలయం

పట్టించుకోని పాలకులు, అధికారులు




8లో

## భగీరథ నల్లా కనెక్షన్లపై ఇంటింటి సర్వే

పారదర్శకంగా నిర్వహించాలంటూ కలెక్టర్ ప్రావీణ్య ఆదేశం

వివరాలు 2లో..






# మూన్నాళ్ల ముచ్చటగా పెట్ పార్క్

రూ.78 లక్షలు వృథా

పర్యవేక్షణ లోపంతో అధ్వానం

మల, మూత్రాలతో దుర్గంధంగా మారిన కుక్కల ఉద్యానవనం

ఆకతాయిలకు అడ్డాగా మారిన వైనం

తెలంగాణ రెండో రాజధానిగా కీర్తింప బడుతున్న వరంగల్ మహా నగరంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కుక్కల ఉద్యానవనం @ డాగ్ పార్క్ @ పెట్ పార్క్ మూన్నాళ్ల ముచ్చటగా మారింది. నగరంలోని 30వ డివిజన్ బాలసముద్రంలో మహా నగర పాలక సంస్థ సాధారణ, పట్టణ ప్రగతి నిధుల నుంచి రూ.78 లక్షలు కేటాయించి ఈ పెట్ పార్క్‌ను నిర్మించారు. 25 సెప్టెంబర్ 2021లో బల్దియా మేయర్ గుండు సుధారాణి, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించగా పలువురు మంత్రులు, జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రారంభించి మూడు సంవత్సరాలు కాకముందే పెట్ పార్క్ పాలకుల నిర్లక్ష్యానికి గురవుతోంది. పర్యవేక్షణ లోపంతో డాగ్ పార్క్ అధ్వానంగా తయారైంది. పెంపుడు కుక్కలకోసం ఏర్పాటు చేసిన పార్క్ ఊర కుక్కలకు ఆవాస స్థలంగా మారింది. వాటి మల మూత్రాలతో పార్క్ దుర్గంధం వెదజల్లుతోంది. సాయంత్రం వేళ ఆకతాయిలు, మద్యపాన ప్రియులకు అడ్డాగా మారింది. గ్రేటర్ వరంగల్ కమిషనర్ క్యాంప్ కార్యాలయానికి కూత వేటు దూరంలోనే ఉన్నా పట్టించునే వారు లేకపోవడంపై జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. - వరంగల్ వాయిస్, హనుమకొండ

# మూన్నాళ్ల ముచ్చటగా..

# పెట్ పార్క్

**రూ.78 లక్షలు వృథా**

**పర్యవేక్షణ లోపంతో అధ్వానం**

**మల, మూత్రాలతో దుర్గంధంగా మారిన కుక్కల ఉద్యానవనం**

**ఆకతాయిలకు అడ్డాగా మారిన వైనం**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పెంపుడు కుక్కలతోపాటు వాటి ప్రేమికులకు ఆహ్లాదంతోపాటు ఆనందం పంచాలన్న లక్ష్యంతో గ్రేటర్ పరిధిలోని 30వ డివిజన్ బాలసముద్రంలో రూ.70లక్షలు వెచ్చించి నిర్మించిన కుక్కల పెట్ పార్క్ కుక్కలు చింపిన విస్తరిలా మారింది. 25 సెప్టెంబర్ 2021లో ప్రారంభించి ఈ పార్క్ కు మొదట్లో పెంపుడు కుక్కల ప్రేమికుల నుంచి విశేష ఆధరణ లభించింది. ఈ పార్క్ లో కుక్కలు ఆటాడుకునేలా పరికరాలతోపాటు పెట్స్ ప్రేమికులకు ఓపెన్ జిమ్, వారితో వచ్చే పిల్లలకు ఆట వస్తువులు, క్రీడా కారులకు షటిల్ కోర్టు, వాకర్స్ కు వాకింగ్ ప్లాట్ ఫారం, ప్రేక్షకులు కూర్చోవడానికి వీలుగా కుర్చీలను ఏర్పాటు చేశారు. ఇందుకు అనుగుణంగా రకరకాల పెంపుడు కుక్కలు పార్క్ కు వస్తుండటంతో పెట్స్ ప్రేమికుల సందడి రోజురోజు పెరిగింది.

## పాలకుల నిర్లక్ష్యం..

గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ నిధులతో నిర్మించిన ఈ పార్క్ సంరక్షణ బాధ్యతలను తొలుత బల్దియాలో పనిచేస్తున్న మహిళా కార్మికురాలికి అప్పగించారు. ఆమె ఉన్నన్ని రోజులు పార్క్ పరిశుభ్రంగానే ఉంది. పెట్ పార్క్ ప్రారంభించిన సంవత్సరం కూడా పూర్తి కాకముందే మహిళా కార్మికురాలిని బదిలీ చేశారు. ఆ స్థానంలో ఒక మహిళా గ్రూపునకు పార్క్ నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. అప్పటి నుంచి పార్క్ ను పట్టించుకునే నాథుడే కరువయ్యారు. పార్క్ కు వచ్చిన కుక్కలకు తోడు ఊర కుక్కలు స్వైర విహారం చేయడంతో కుక్కల మల, మూత్రాలతో ఉద్యానవనం దుర్గంధంగా మారింది. పార్క్ లోని చెట్లకు నీరు పోసేవారే కరువయ్యారు.

## పార్క్‌కు తాళం..

నిర్వహణ లోపంతో పార్క్ కు తాళం వేశారు. మహిళా సంఘం సభ్యులకు తీరిక ఉన్న సమయంలో వచ్చి గేట్లు తెరుస్తున్నారు. పది, పదిహేను రోజులకు ఒకసారి ఆ మహిళా సంఘం నాయకురాలు పర్యవేక్షురాలిగా వచ్చి పోతుండడంతో సమస్యలు తిష్ఠ వేశాయి. కుక్కల కోసం ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. సందర్శకులు కూర్చునే కుర్చీలు సైతం విరిగిపోయాయి. పిల్లల ఆటవస్తువులు పాడైపోయాయి. ఇటున్న పుల్ల అటు పెట్టే వారే కరువయ్యారు. ఇటీవల కురిసిన గాలివానలకు పార్క్ లోని మ్యాట్ లు కొట్టుకుపోయాయి. దీంతో సందర్శకులే కొట్టుకు పోయిన మ్యాట్ లను తిరిగి సాధారణ స్థితిలో ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.


## తప్పని ఇబ్బందులు..

దీంతో డాగ్ పార్క్ వచ్చే పెట్ పేరెంట్స్ అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మహిళా సంఘానికి ఇచ్చిన కాంట్రాక్టును వెంటనే రద్దు చేసి జీడబ్ల్యూఎంసీ పర్యవేక్షణలోనే పార్క్ నిర్వహణ సాగాలని పెట్ ప్రేమికులు కోరుతున్నారు. ధ్వంసమైన ఆటవస్తువుల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. డాగ్ పార్క్ కు ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రహరీని శాశ్వత పద్ధతిలో నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఉద్యానవనాలంటే అహ్లాదకరమైన వాతావరణం కల్పించాల్సిన ఉద్యానవనం ఊర కుక్కల మల, మూత్రాలతో ధుర్గందం వెదజల్లుతోంది.

## ఆకతాయిల అడ్డా..

రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొంత మంది పోకిరీలు డాగ్ పార్క్ లో మద్యం సేవించి బీరు బాటిళ్లను చిందర వందరగా పడేసిన దృష్యాలు దర్శనమిస్తున్నాయి. ఈ పార్క్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయానికి, గ్రేటర్ కమిషనర్ సీసీ కార్యాలయాలకు కూత వేటు దూరంలో ఉన్నా పట్టించుకునేవారే కరువయ్యారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ డాగ్ పార్క్ పర్యవేక్షణ బాధ్యతలను గ్రేటర్ వరంగల్ మునిసిపల్ ఉద్యానవన శాఖకు అప్పిగిస్తే ఆ శాఖ అధికారులు ఇటు తొంగిచూసిన పాపాన పోలేదంటున్నారు. వెంటనే 30 డివిజన్ కార్పొరేటర్ రావుల కోమల కిషన్, స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, బల్దియా కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి డాగ్ పార్క్ కు పూర్వ వైభవం తీసుకురావాలని, అందుకు నిరంతర పర్యవేక్షణ సిబ్బందిని ఏర్పాటు చేయాలని పెట్ ప్రేమికులు, పోషకులు కోరుతున్నారు.












# శిథిలావస్థలో గ్రంథాలయం

**పట్టించుకోని పాలకులు, అధికారులు**



**వనంగల్ వాయిస్, వర్ధన్నపేట :** విజ్ఞానాన్ని అందించాల్సిన వర్ధన్నపేట పట్టణంలోని గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరుకుంది. గత కొన్ని సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోలేదు. గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించాలంటూ గత ప్రభుత్వానికి పలుమార్లు మొర పెట్టుకున్నా అప్పటి ప్రజా ప్రతినిధులు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని వర్ధన్నపేట మునిసిపాలిటీ కార్యాలయంగా వినియోగించుకోవడంతో గ్రంథాలయం శిథిల భవనంలోకి మార్చక తప్పలేదు. అయితే మునిసిపాలిటీకి నూతన భవనం నిర్మించిన తర్వాత గ్రంథాలయాన్ని తిరిగి పాత భవనంలోకి మార్చాలన్న పాఠకులు, పట్టణంలోని యువత, గ్రంథాలయ ప్రియుల మాటలు నీటి మూటలుగా మారాయి. పాత మునిసిపాలిటీ భవనం నిరుపయోగంగా ఉన్నందున అందులో రక రకాల పుస్తకాలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తే ఉద్యోగాల కోసం ప్రిపేర్ అయ్యే యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రజల అభిప్రాయ పడుతున్నారు. నూతన భవనం నిర్మించేందుకు అయ్యే కర్చు కూడా మిగులుతుందంటున్నారు. ఆ ఖర్చుతో అనేక రకాల కాంపిటేటివ్ పుస్తకాలు కొనవచ్చంటున్నారు. కావున కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం, ఎమ్మెల్యే నాగరాజు దీనిపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. యువత పక్షాన నిలిచి సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్ తో చర్చించి శిథిలావస్థలో గ్రంథాలయం సమస్యను పరిష్కరించాలని స్థానికులు, పట్టణంలోని యువత కోరుతోంది.

# సెమీ రెసిడెన్షియల్ విద్యావిధానంపై సమీక్ష

**ప్రభుత్వ పాఠశాల్లోనే మెరుగైన విద్య**

**టెన్త్‌లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులతో సీఎం రేవంత్**

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ప్రభుత్వ పాఠశాల్లో సెమీ రెసిడెన్షియల్ విద్యావిధానంపై సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 9వ తేదీ నుంచి ప్రారంభమైన జయశంకర్ బడి బాట కార్యక్రమం ఈ నెల 20వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని అన్నారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, తాను ప్రభుత్వ బడుల్లోనే చదివామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. సోమవారం పదో తరగతిలో 10జీపీఏ సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో సీఎం రేవంత్ ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలన్నారు. నారాయణ, చైతన్య స్కూల్స్ లో చదివితే ఫొటో దిగేందుకే పరిమితం అవుతుందని, కానీ, ప్రభుత్వ స్కూల్స్ లో చదివి రాణిస్తే నా పిల్లలని గర్వంగా చెబుతానన్నారు. 90 శాతం ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు ప్రభుత్వ బడుల్లో చదువుకున్నవారేనని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వాహణ మహిళా సంఘాలకే ఇచ్చామన్నారు. విద్యకు కేటాయించే నిధుల్లో ఎక్కువ శాతం జీతాలకే అవుతోందన్నారు. విద్యపై చేసేది ఖర్చు కాదని.. అది, పెట్టుబడని చెప్పారు. విద్యపై నిరంతరం పర్యవేక్షించేందుకు ఓ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ప్రకటించారు. గత పాలనలో ప్రభుత్వ బడులు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని..విద్యార్థులు లేరనే నేపంతో బడులను మూసేశారని ఆరోపించారు. ప్రైవేటు స్కూల్స్ కు పంపిస్తే.. అప్పుల పాలవుతారని చెప్పారు. గ్రామాల్లో స్కూల్స్ పై నిర్లక్ష్యం వహిస్తే.. భవిష్యత్ లో తీవ్ర నష్టం జరుగుతుందని సీఎం రేవంత్ అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డు, 11వ వార్డులలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సోమవారం బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అడ్మిషన్లు పొందే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించేటట్లు కృషి చేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు అందిస్తున్నారని, అదేవిధంగా విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉచిత కరాటే శిక్షణ శిబిరం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని క్రియేటివ్ కరాటే డో ఆధ్వర్యంలో మే 1 నుంచి జూన్ 10 వరకు నిర్వహించిన ఉచిత కరాటే శిక్షణ శిబిరం నేటితో ముగిసింది. గత 33 సంవత్సరాల నుంచి తమ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ అవకాశాన్ని మండల కేంద్రంలోని వివిధ గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడం తమకు చాలా తృప్తినిచ్చిందని క్లబ్ వ్యవస్థాపకుడు మాడ సంపత్ అన్నారు. 40 రోజులుగా మా వద్ద సెల్ఫ్ డిఫెన్స్, నాన్ చాక్స్, సింగిల్, డబుల్ స్టిక్, స్వాడ్స్, కటా, స్పారింగ్ విభాగాల్లో విద్యార్థులు చాలా ఆసక్తి చూపించారని తెలిపారు. వేసవి శిక్షణలో ఎంతో ఓపికతో మెలకువలు తనతో పాటు మాస్టర్స్ బోట్ల స్వామి, గడ్డం రాజు, పోచంపల్లి రితిక, మహ్మద్ జమీల్ నేర్పించారని పేర్కొన్నారు. శిక్షణ పొందిన వారిలో ప్రతిభ ను గుర్తించి వారికి బెల్ట్ ప్రదానం చేయడం జరిగిందని సంపత్ తెలిపారు. బెల్ట్ ప్రధాన కార్యక్రమానికి తెలంగాణ చీఫ్ పాలకుర్తి పాపయ్య పాల్గొన్నారు. ఉచిత కరాటే శిక్షణ ప్రతి గురువారం, ఆదివారం రెగ్యులర్ గా ఉంటుందని ఆసక్తి గలవారు పాల్గొనవచ్చన్నారు.

## రక్త దాతలు తలసేమియా పిల్లల కోసం ముందుకు రావాలి

### ఈవీ శ్రీనివాస్ రావు, బత్తిని శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మొహమ్మద్ ముస్తాక్ నెహల్ జన్మదిన సందర్భంగా ఆదివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి అతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈవీ శ్రీనివాస్ రావు, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు బిల్లా రమణారెడ్డి విచ్చేసి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్బంగా ఈవీ శ్రీనివాస్ రావు, బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదానంతో తలసేమియా బాధితులకు పునర్జన్మ ఇవ్వొచ్చన్నారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అభినందించినారు. రక్త దాతలు తలసేమియా పిల్లల కోసం ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ రావు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు బిల్లా రమణారెడ్డి, స్నేహితులు, రక్తదాతలు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం కలేక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవెన్యూ శాఖ కు సంబంధించినవి (20), ఉద్యోగాలకు సంబంధించినవి (09), పెన్షన్ కు సంబంధించినవి (09), ఇతర శాఖలకు సంబంధించినవి (17), మొత్తం (55) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, ఆర్డీవో సత్యపాల్ రెడ్డిలతో కలిసి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలం మూడు నెలలు జిల్లా అధికారులు, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బీ, ఇరిగేషన్ , పంచాయతీ రాజ్ శాఖల అధికారులు వెంటనే మరమ్మత్తు పనులను ప్రారంభించాలని, వర్షాల నేపథ్యంలో రెడ్ జోన్ లో ఉండే ప్రాంతాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తమ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీనివాస్ కుమార్, డీఎంహెచ్ ఓ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, జిల్లా పశువైద్యాధికారి జె.రవికుమార్, డీఈఈ టీజి ఎన్పీడీసీఎల్ పి.నాగేశ్వరరావు, డీఐఓ ఇరిగేషన్ డి.అప్పలనాయుడు, డీఈఓ పాణిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ చంద్ర, మత్స్య శాఖ అధికారి శ్రీపతి, డీసీఓ సర్దార్ సింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** నేటి రాష్ట్ర ప్రభుత్వం బీద విద్యార్థులు విద్యనభ్యసించుటకు ఎటువంటి ఫీజు లేకుండా ప్రభుత్వం అందిస్తున్న అనేక సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల పాలకవర్గ అధ్యక్షుడు 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. 10న శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్యాల సోమశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన బడిబాట కార్యక్రమానికి కార్పొరేటర్ మరుపల్ల రవి పాలకవర్గం అధ్యాపక బృందంచే ఇంటింటికి తిరుగుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించారు. ఈ సందర్భంగా మరుపల్ల రవి మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం క్వాలిఫైడ్ టీచర్లతో బోధన జరుగుతుందన్నారు. కార్యదర్శి ఏరా కోటేశ్వర్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి గురుతరమైన బాధ్యత ఉపాధ్యాయుల మీదనే ఉందన్నారు. ఈ బడిబాట కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి ఏరా కోటేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్యాల సోమశేఖర్, పాలకవర్గ సభ్యులు బండారి సదానందం, యాదగిరి, నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### కేయూ పరిపాలన భవనాన్ని ముట్టడించిన ఎస్ఎఫ్ఐ



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో యూనివర్సిటీ విద్యార్థులతో కలిసి పరిపాలన భవనాన్ని ముట్టడించి అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీని నియమించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదన్నారు. విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేవన్నారు. సమస్యలపై మాట్లాడితే ఎవరు స్పందించడం లేదన్నారు. మెస్ లో మెనూ పాటించడం లేదని, విద్యార్థులకు క్వాలిటీ రైస్, కూరలు పెట్టడం లేదన్నారు. అలాగే, మజ్జిగ, పాలు, టీ కూడా సరిగా ఉండడం లేదని మండిపడ్డారు. అయినా విద్యార్థులు మెస్ బిల్లులు పే చేస్తున్నారన్నారు. అనంతరం యూనివర్సిటీ రిజిస్ట్రార్ మల్లారెడ్డి హాస్టల్స్ డైరెక్టర్ స్పందించి వచ్చి అక్కడికి చేరుకొని విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఏ సమస్య ఉన్న ఇక నుంచి పరిష్కరించే విధంగా ముందడుగు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థులు శ్రీనాథ్, పృథ్వీ, అతిరం ప్రవళిక, అనూష, శిరీష, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను అమలు చేయాలి

### ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గడ్డం నాగార్జున



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎంసీపీఐ(యూ)తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హనుమకొండ నాయబ్ తహసీల్దార్ రంజిత్ కు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐ(యూ)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గడ్డం నాగార్జున మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల మౌలిక సమస్యలు ఆరోగ్యం, గృహ వసతి, నివాస స్థలాలు, పౌష్టిక ఆహారం, నిత్యావసర ధరలు, విద్య, నిరుద్యోగం లాంటి సమస్యలను పూర్తిగా విస్మరించిందన్నారు. అలాగే కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసింది. మీరు చేసిన వాగ్దానాలను అమలు చేస్తారని తెలంగాణ ప్రజలు నమ్మకంతో, విశ్వాసంతో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలను అమలు చేసేందుకు చేస్తున్న కృషి ఈ పరిస్థితులలో ఏమాత్రం సరిపోదన్నారు. మీరు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ఇప్పుడు రాజకీయ పరిస్థితులలో చాలా అత్యవసరమని తెలిపారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రైతుబంధు, కౌలు రైతులకు చేసిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో, కాలేజీలలో, కార్పొరేషన్ స్థాయి విద్య అందించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. సామాన్య విద్యార్థులకు అందుబాటులో లేని ప్రైవేట్ విద్యా వ్యవస్థను రద్దు చేయాలన్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకున్న అర్హులైన వారందరికీ వెంటనే మంజూరు చేయాలన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాల కల్పన కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఉద్యోగ క్యాలెండర్ ను తక్షణమే ప్రకటించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు స్థాపించాలని, ఉద్యోగ, ఉపాధి కల్పన చర్యలు తక్షణమే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాస్ సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు మొగిలి శ్రీనివాస్ రావు, పార్టీ సభ్యులు మట్టెడ మొగిలి, ఉమమహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే డామురళి నాయక్ సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. పలు వార్డులు తిరుగుతూ రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ వారికి మెరుగైన వైద్యం అందించాలని అక్కడ ఉన్న వైద్య సిబ్బందికి మహబూబబాద్ శాసనసభ్యుడు డాక్టర్ భూక్య మురళి నాయక్ సూచించారు అనంతరం వైద్య సిబ్బందితో మీటింగ్ నిర్వహించి ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలున్న వాటిని తక్షణమే నా దృష్టికి తీసుకురావాలని సూపరెండెంట్ కు, వైద్య అధికారులకు సూచించారు. ఆస్పత్రి సిబ్బంది ఎవరైనా సరే పేషంట్లతో దురుసుగా ప్రవర్తించిన వారిపైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, వివిధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అమిత్ షాను కలిసిన ఈటల, అరూరి, ఎర్రబెల్లి



**వరంగల్ వాయిస్, న్యూఢిల్లీ :** కేంద్ర మంత్రిగా నిన్న ప్రమాణస్వీకారం చేసిన అమిత్ షాను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావుతో కలిసి మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అనంతరం అమిత్ షాను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గంగిళ్ల లింగారెడ్డి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

### తాటిపాముల వెంకట్రాములు సంతాపం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారత కమ్యూనిస్టు పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు కామ్రేడ్ గంగిళ్ల లింగారెడ్డి హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో తన నివాసంలో సోమవారం ఉదయం తుది శ్వాస విడిచారు. వీరి మరణం పట్ల సీపీఐ రాష్ట్ర నాయకుడు, ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి తాటిపాముల వెంకట్రాములు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. వరంగల్ తాలూకా పార్టీ కార్యదర్శిగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా పార్టీ, ప్రజాసంఘాల విస్తరణకు విశేష కృషి చేశారు. రైతు కూలీల సమస్యలపై జిల్లా సమగ్ర అభివృద్ధికై జరిగిన అనేక పోరాటాలలో ముందు వరుసలో ఉన్నారు. అనేక ఆటుపోటులను, ఇబ్బందులను, నిర్బంధాలను ఎదుర్కొని కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లారు. వీరి మరణం జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజా పోరాటాలకు తీరని లోటు. తుది శ్వాస వదిలే వరకు కమ్యూనిస్టు సిద్ధాంతాలకు నిబద్ధుడై ఉత్తమ కమ్యూనిస్టుగా జీవితాన్ని కొనసాగించారు. నేటి యువతరం వీరి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదని వెంకట్రాములు తెలిపారు.

## మార్నేని రవీందర్ రావును కలిసిన లింగమూర్తి



**వరంగల్ వాయిస్, పరకాల :** మాదారం సొసైటీ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ (టీఎస్ సీఏబీ) చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మార్నేని రవీందర్ రావును సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. తమకు అన్ని విధాలా సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ జిల్లా డైరెక్టర్ గుండెబోయిన నాగయ్య, మాదారం పీఏసీఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, డబ్ల్యూడీసీసీబీ డైరెక్టర్లు నర్సింగరావు, డి.రమేష్, గోపాల్ రావు, చెట్టుపల్లి మురళి, పోలేపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై మొరాన్ని లెవల్ చేసిన శ్రీధర్ యాదవ్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని యాదవ నగర్ నుంచి పెద్దమ్మ గడ్డ వెళ్లే మార్గంలో రోడ్డు పైన మొరం పోయడంతో రెండు రోజుల క్రితం రాత్రి జారీ పడి ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం తీసుకున్న 4వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ వెంటనే స్పందించి రోడ్డు పైన పోసిన మొరాన్ని స్వయంగా అతడే డోజర్ తో లేవల్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్దియా నిర్లక్ష్యం వల్ల ఒక వ్యక్తి బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ యాదవ్ ను వాహనదారులు అభినందించారు.

## తెలుగు వెలుగు పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ, విశ్వబ్రాహ్మణ వేద పురోహిత పాఠశాల వేములవాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, భారతరత్న దివంగత పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాలు-2024ను పురస్కరించుకొని వివిధ రంగాల్లో కృషి చేసిన వారి నుంచి జాతీయ పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ చైర్మన్ పోలోజురాజ్ కుమార్, కన్వీనర్ డాక్టర్ వలబోజు మోహన్ రావు, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముకాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గు కథ, రంగస్థలం కళాకారులు, జ్యోతిష్యం, వాస్తు, పురోహితం, సైన్స్ అండ్ టెక్నాలజీ, యోగా, డోలక్, హార్మోనియం, భజన, సామాజిక సేవా, క్రీడలు, షార్ట్ ఫిలిం, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులతో పాటు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 15 వరకు దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు 9100174351, 9441261585 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఎంపికైన పురస్కార గ్రహీతలకు ఈ నెల 30న కరీంనగర్ లో నిర్వహించే కార్యక్రమంలో పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు వారు తెలిపారు.

## టీజీవీఎన్-జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా మేడారపు సుధాకర్



**వరంగల్ వాయిస్, కేయూ :** తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ (టీజీవీఎన్ -జేఏసీ) తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా డాక్టర్ మేడారపు సుధాకర్ ను నియమిస్తూ తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ కోటూరి మానవతారాయ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోటూరి మానవతారాయ్ మాట్లాడుతూ 2016 విద్యార్థి నిరుద్యోగ జేఏసీ పాదయాత్రలో కీలక భూమిక పోషించి, విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై ఉద్యమిస్తూ, వాటి పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తున్న డాక్టర్ మేడారపు సుధాకర్ ను తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా నియమిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ గా నియామకమైన డాక్టర్ మేడారపు సుధాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ కోటూరి మానవతారాయ్ కి, రాష్ట్ర నాయకులు పట్ట నాగరాజు, తాళ్లపల్లి నరేష్, దుర్గం వినోద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ టీకాపై అవగాహన



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పట్టణంలోని పత్తిపాక రోడ్డులోని ఐఎంఏ హాల్ లో జిల్లాలో ఉన్న వైద్యాధికారులకు, పల్లె దావఖాన డాక్టర్లకు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కు, సూపర్ వైజర్ స్టాఫ్ కు, ఆశా, నోడల్ పర్సన్ కు, వయోజన బీసీజీ వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 18 సంవత్సరాల పైబడిన వారందరికీ బీసీజీ టీకా అందించేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని పెద్దలకు ఉచితంగా బీసీజీ వ్యాక్సిన్ అందించేందుకు అవసరమైన కార్యాచరణ తయారు చేయాలని, ఈ శిక్షణ పూర్తయిన తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. బీసీజీ, వ్యాక్సిన్ సార్వత్రిక వ్యాధికి నిరోధక టీకాగా చిన్న పిల్లలకి ఇచ్చేదని, పెద్ద వాళ్లకు అడల్ట్ డోస్ ఇస్తారని, ఎలాంటి అపోహలు పడవద్దని కోరారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, వెల్ నెస్ వాక్సినేషన్ కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరెవరికి ఇవ్వాలనేది సర్వే ఆధారంగా గుర్తించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష్, డాక్టర్ మురళీధర్, డాక్టర్ ప్రశాంత్, డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్, ఎన్ టీఈపీ కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు, డాక్టర్ బిందు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, కేవీ రాజు హెల్త్ ఎడ్యుకేటర్, వడ్డే బోయిన శ్రీనివాస్, డీపీహెచ్ఎన్ఓ మంగమ్మ, డీడీయం సౌమిత్, నీలిమ శ్వేత, అశోక్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ శ్రేణుల సంబురాలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మూడోసారి భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రిగా బండి సంజయ్ కుమార్, కిషన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కరీంబాద్ బొడ్రాయి దగ్గర బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగీకార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రఘు, రంజిత్, సతీష్, మల్లేష్ యాదవ్, చక్రి, సాయి కృష్ణ, నాగరాజు, రఘుపతి పాల్గొన్నారు.

# రక్తదానంతో తలసేమియా బాధితులకు పునర్జన్మ

## పెద్ది వెంకట నారాయణ గౌడ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్వచ్ఛందంగా తలసేమియా బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చి రక్తదానం చేసిన రక్తదాత పి.మహేశ్వర్ చారి దంపతులను రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్ సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వస్తున్న రక్తదాతలకు కృత్జతలు తెలిపారు. రక్తదానంతో తలసీమియా బాధితులకు పునర్జన్మ ఇవ్వొచ్చున్నారు. తలసేమియా చిన్నారులకు నిత్యం రక్తం అవసరముంటుందని, పుట్టినరోజు, పెళ్లి రోజు సందర్భంగా స్వచ్ఛందగా రక్త దానానికి ముందుకు వచ్చి రక్తదానం చేసి తలసేమియా బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, రెడ్ క్రాస్ సిబ్బంది జి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘన్ పూర్ :** చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామం పద్మశాలి కులానికి మెరుగు నర్సయ్య నేత 80 సంవత్సరాలు మృతి చెందడంతో సోమవారం మధ్యాహ్నం స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అందరితో మంచిగా ఉండే నరసయ్య మరణం బాధాకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగారెడ్డి స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ పద్మశాలి సంఘం ఇంచార్జి గజ్జల దామోదర్ నేత, బీసీ రాజ్యాధికార సమితి జనగాం జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత, వెంకన్న, రఘు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ములుగు రోడ్డులోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలో ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ హనుమకొండ భిక్షపతి జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ జన్మదినం, పెళ్లిరోజు లాంటి శుభకార్యాలకు పార్టీల పేరుతో వేలాది రూపాయలు దుర్వినియోగపరచకుండా వృద్ధాశ్రయంలోని వృద్ధులకు, అనాథాశ్రమంలోని పిల్లలకు, మానసిక వికాస కేంద్రంలోని దివ్యాంగులకు ఒక పూట ఆహారం అందించాలని సూచించారు. తన జన్మదినం సందర్భంగా 50 మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కన్నె రాజు, రాజేందర్, డప్పు శ్రీకాంత్, శివ ,ప్రణయ్,సందీప్, నరేష్, రమేష్ పవర్, కార్తీక్, జలపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన అక్రిడేషన్ కార్డులు అందించాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఈ నెల 30న గడువు ముగుస్తున్న నేటికీ వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందలేదని, వెంటనే నూతన కార్డులు జారీ చేయాలంటూ జిల్లా కలెక్టర్, మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ అద్వైత్ కుమార్ సింగ్ కు వినతి పత్రం జర్నలిస్టులు అందజేశారు. గతంలో కూడా ప్రజావాణిలో దరఖాస్తు చేసిన నేటి వరకు కనీసం ఎటువంటి సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశ్శారు. ఇప్పటికైనా మా సర్వీసు నష్ట పోకుండా నూతన అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని బంధు శ్రీధర్, సిరికొండ విక్రమ్, జిల్లా కలెక్టర్ ను కలసి తమ సమస్యను తీర్చాలంటూ విన్నవించారు.

# కుల సర్వే 'కసరత్తుకు నిపుణుల'తో- బీసీ కమిషన్ భేటీ


**వివిధ రంగాల విషయ నిపుణులతో సుధీర్ఘ సమాలోచనలు**

**విధి విధానాల ఖరారుకు అభిప్రాయాలు కోరిన బీసీ కమిషన్**



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** రాష్ట్రంలో త్వరలో చేపట్టబోయే "సామాజిక , ఆర్థిక కుల సర్వే" (కుల గణన) కు సంబంధించి, తాము వెలిబుచ్చిన మౌఖిక అభిప్రాయాలను, లిఖిత పూర్వక ప్రతిపాదనలను పరిశీలించి, తగు విధంగా చర్యలు చేపట్టడానికి వీలుగా, ప్రభుత్వానికి నివేదిక అందచేయాలని పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సస్ విషయ నిపుణులు, మేధావుల ప్రతినిధుల బృందం రాష్ట్ర బీసీ కమిషన్ ను కోరింది. సామాజిక,ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో నిర్దిష్టంగా "కుల సర్వే" మొదలు పెట్టడానికి గానూ, పూర్తి స్థాయి "కార్యాచరణ ప్రణాళిక"(యాక్షన్ ప్లాన్ ) రూపొందించి ఇవ్వాలని, ప్రభుత్వం బీసీ కమిషన్ ను కోరింది. కాగా, రాష్ట్రంలో ఇప్పటికే అధికారికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన కుల సర్వే చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే "కుల సర్వే"కు విధి విధానాల ఖరారు, ప్రశ్నావళి రూపకల్పన, అవలంభించాల్సిన పద్ధతులు మున్నగు అంశాలపై రాష్ట్ర బీసీ కమిషన్ పని మొదలు పెట్టింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, సభ్యులు సీహెచ్ ఉపేంద్ర, శుభ ప్రద్ పటేల్, కే.కిశోర్ గౌడ్, సభ్య కార్యదర్శి బి.బాల మాయదేవి (ఐ.ఏ.ఎస్) లతో, పీపుల్స్ కమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీ ఖైరతాబాద్(హైదరాబాద్) రాష్ట్ర బీసీ కమిషన్ కార్యాలయంలో జరిగింది. ఈ సమాలోచనలలో జస్టిస్ చంద్ర కుమార్, ప్రొఫెసర్ మురళి మనోహర్, ప్రొఫెసర్ పీఎల్.విశ్వేశ్వర్ రావు , ప్రొఫెసర్ ఐ.తిరుమలి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి, ప్రొఫెసర్ సింహాద్రి, ప్రొఫెసర్ పద్మజాషా, ప్రొఫెసర్ నరేంద్ర బాబు, డాక్టర్ ఎస్ పృథ్వీరాజ్, దేవల్ల సమ్మయ్య, సతీష్ కొట్టే తదితరులతో కూడిన ప్రతినిధి బృందం మౌఖికంగా తమ అభిప్రాయాలను, సలహాలను, ఇచ్చింది. పలు ఆక్షేపణలను వెలిబుచ్చింది. లిఖిత పూర్వకంగా పలు అధ్యయన పత్రాలను అందజేసింది. విషయ నిపుణులు, మేధావులతో జరిగిన ఈ సమావేశం సుధీర్ఘంగా కొనసాగింది. ఈ సందర్భంగా తమిళనాడు, కర్ణాటక , ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల లో నిర్వహించిన "కుల సర్వే"లపై లోతుగా చర్చించారు. ఆయా రాష్ట్రాలలో సర్వేలు చేస్తున్నపుడు ఉత్పన్నమైన న్యాయపరమైన సమస్యలు, ప్రజల స్పందన, సాంకేతికంగా వివిధ అంశాలు, సాఫ్ట్ వేర్ ను రూపొందించడం, ఇలా ఒక్కొక్కటిగా కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం ఈ ప్రతినిధుల బృందానికి సాధికారికంగా వివరించారు. ఇప్పటికే బీసీ కమిషన్ దేశవ్యాప్తంగా సేకరించిన అధ్యయన వివరాలను వివిధపత్రాల రూపంలో అందచేశారు. మౌఖికంగా అనేక అంశాలను, సోదాహరణంగా ప్రతినిధుల బృందానికి వివరించారు. ఈ నేపథ్యంలో పీపుల్స్ కమిటీ తమ సంతృప్తిని వ్యక్తం చేసింది. ప్రత్యేకంగా ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణాన్ని అభినంధించింది. ఈ భేటీ ఫలవంతంగా జరిగిందని పీపుల్స్ కమిటీ తమ సంతోషాన్ని వ్యక్తం చేసింది. రాష్ట్ర బీసీ కమిషన్ కొనసాగిస్తున్న "కుల సర్వే" యాక్షన్ ప్లాన్ తయారీలో భాగంగా, త్వరలో రాష్ట్రంలోని అన్ని వర్గాల, ప్రతినిధులు, మేధావులు, ప్రజా, కుల సంఘాలను ఆహ్వానిస్తామని ఛైర్మన్ కృష్ణమోహన్ రావు తెలిపారు. వారం లోపే తేదీలను ప్రకటిస్తామని పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు పరిగణలోకి తీసుకొని, నిర్మాణాత్మకంగా, హేతుబద్ధంగా ప్రభుత్వానికి నివేదించనున్నట్లు ఆయన వివరించారు.

# హాస్పిటల్స్‌లో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి బి. కళావతి భాయి మహబూబాబాద్ పట్టణంలోని హాసిని ఫిజియోథెరపీ క్లినిక్, అరవింద్ హాస్పిటల్, రమేష్ చంద్ర మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్, కీర్తి హాస్పిటల్ తదితర హాస్పిటల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -2010 ప్రకారం ఆసుపత్రులలో అన్ని సదుపాయాలు కల్పించాలని ఆసుపత్రులు యాజమాన్యాలను కోరారు. ప్రతి హాస్పిటల్ లో ఆక్ట్ ప్రకారం ఓపీ, సర్జరీలు వైద్యపరమైన సేవలకు రేట్ల పట్టికను పెట్టాలని ఆదేశించడం జరిగింది. అలాగే, యాక్ట్ ప్రకారం ప్రతి హాస్పిటల్ డయాగ్నొస్టిక్ సెంటర్లు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. హాస్పిటల్ ఎవరైనా రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నడిపిస్తున్నట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. అలాగే హాస్పిటల్ లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలనుచ విద్యాపరమైన అర్హతలుచ మొదలైనవి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఇవ్వవలసిందిగా ఆదేశించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి బి.కళావతి భాయితో పాటుగా కావేటి మంగమ్మ డీపీహెచ్ఎన్ఓ, మహేందర్ రెడ్డి, ఆరోగ్య విద్యా బోధకులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండల తహసీల్దార్ కు ఎంసీపీఐయూ పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎంసీపీఐయూ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు ఆరు నెలలు అవుతోంది. ఎన్నికల ముందు ప్రజలకు చేసిన అనేక వాగ్దానాలను అమలు చేయాలన్నారు. వృద్ధులకు రూ. 4000 పెన్షన్ ఇవ్వాలని, వికలాంగులకు రూ.6000 పెన్షన్ ఇవ్వాలి, ప్రతి మహిళకు నెలకు రూ.2500 లు చేసిన వాగ్దానం అమలు చేయాలన్నారు. గ్యాస్ సిలిండర్ రూ.500లకు నేరుగా లబ్ధిదారులకు అందించాలని, రెండు లక్షల రైతుల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలి, కౌలు రైతులకు రైతుబంధు, కౌలు రైతులకు చేసిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ గృహ నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకున్న అర్హులైన వారందరికీ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. పోడు వ్యవసాయం పరిరక్షించేందుకు తక్షణమే పోడు వ్యవసాయదారులకు పట్టాలు ఇవ్వాలని, రెవెన్యూ అధికారుల దాడుల నుండి పోడు రైతులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మొర్రి శ్రీను, సాంబయ్య, అచ్చా నాయక్, గోరెమియా రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ మామిండ్ల రాజు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని 31వ డివిజన్ లోని కేతాన్ ప్రైమ్ స్కూల్ ఆఫ్ నర్సరీ టు సెవెంత్ క్లాస్ వరకు గల నూతన స్కూల్ ను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు తెలిపారు. ఈ సందర్భంగా మామిండ్ల రాజు మాట్లాడుతూ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్న కరస్పాండెంట్ టి.ఈశ్వర్ కుమార్ కు అభినందనలు తెలుపుతూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్వేత మాట్లాడుతూ సిబ్స్ , ఐసీఎస్సీ ఇంటిగ్రేటెడ్ సిలబస్, బస్సు సౌకర్యం, డిజిటల్ క్లాస్ రూమ్స్, పిల్లలకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకునే టీచర్స్, సిబ్బంది, ఉన్నారని తెలిపారు.

# భవన నిర్మాణ రంగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## బీఎన్ఆర్కేఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఎన్ఆర్కేఎస్ (భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బైక్ ర్యాలీ నిర్వహించి కలెక్టర్లకు పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సోమవారం హనుమకొండ జిల్లా భవన నిర్మాణ రంగాల కార్మికులు, 10 రంగాల వారు హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు వినతి పత్రం అందజేశారు. తాపీ మేస్త్రీలు, ప్లంబింగ్ శానిటరీ వర్కర్స్, ఎలక్ట్రీషియన్, మార్బుల్, స్లాబ్ కార్మికులు,పేయింటింగ్,కార్పెంటర్స్, రాడ్ బైండింగ్ కార్మికులు,సెంట్రింగ్ కార్మికులు, అధిక సంఖ్యలో కార్మికులు, వివిధ మండలాల నుంచి, హనుమకొండ నగరం నాలుగు అడ్డాల నుంచి, ఐనవోలు మండలం, ఖాజీపేట మండలం, ధర్మసాగర్ మండలం, హసన్పర్తి మండలం, కమలపూర్ మండలం, భీమదేవరపల్లి మండలం, ఉల్లిగడ్డ దామెర మండలం, వేలేరు, నుంచి మండలాల వారీగా బైక్ ర్యాలీగా అధికసంఖ్యలో 600 మంది పాల్గొన్నారు. అనంతరం కార్మికులు పెద్ద ఎత్తున బీఎన్ఆర్కేఎస్ జిందాబాద్, భవన నిర్మాణ రంగాల కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, కామల్ల ఐలన్న నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలు చేశారు. అనంతరం సభను ఉద్దేశించి, బీఎన్ఆర్కేఎస్ రాష్ట్ర కార్యదర్శి, హనుమకొండ జిల్లా ఇంఛార్జి, పంకెర్ల కుమారస్వామి యాదవ్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మికులు గత 20 సంవత్సరాల క్రితం కామల్ల ఐలన్న ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి చట్టం తెచ్చుకుంటే, ఈరోజు ప్రైవేట్ వ్యక్తులకు దొంగ దారిలో పైరవీకారులు దొంగ లేబర్ కార్డులను ఇవ్వడం వలన అసలైన కార్మికులకు నష్టం జరిగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మూలవీర నర్సింహులు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, ఎండీ అజీమొద్దీన్ మాట్లాడుతూ మీ సేవా కేంద్రాల్లో బోగస్ లేబర్ కార్డులను విచ్చలవిడిగా ఇస్తున్నారని అన్నారు. వెంటనే మీ సేవ సభ్యత్వాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 50ఏళ్లు నిండిన కార్మికులకు నెలకు రూ.5 వేలు పింఛన్ ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న క్లైములను, వెంటనే విడుదల చేయాలని లేబర్ అధికారులను కోరారు. అనంతరం నాయకులు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు అందించారు. బీఎన్ఆర్కేఎస్ హనుమకొండ జిల్లా కోశాధికారి అంకం రావు, ఉపాధ్యాయులు, చిక్కుడు రవిందర్, పూసాల సంపత్, జిల్లా కార్యదర్శి బుర్రి రాజేందర్, రాజేందర్, పిల్లి సంపత్, జిల్లా ప్రచార కార్యదర్శి జేరిపోతుల భిక్షపతి, పేయింటింగ్, అధ్యక్షులు, ప్లంబింగ్, మేస్త్రీ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, గ్రామాల అధ్యక్షులు, కార్మికులు, అందరూ పాల్గొన్నారు.

## ప్రభుత్వం కండర క్షీణత వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వడ్డేపల్లిలో గల విద్యా ఫౌండేషన్ కార్యాలయంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నాగారం గ్రామానికి చెందిన నేరెల్లి రాముకు ఫౌండేషన్ సభ్యులు రూ. 30,000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్ల మహేందర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం కండర క్షీణత వ్యాధికి బలైన రాము పూర్తిగా వీయిల్ చైర్ కు పరిమితం కావడంతో కుటుంబ భారం మోయలేకపోతున్నాడని తెలుసుకొని ఫౌండేషన్ ద్వారా సహాయం అందించామని అన్నారు. ప్రపంచంలో ఈ వ్యాధికి ఎలాంటి చికిత్స లేదని కాబట్టి, తప్పనిసరిగా ఇలాంటి వ్యాధిగ్రస్తులను ప్రభుత్వం ఆదుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు గురజాల తిరుపతిరెడ్డి, సభ్యులు వెల్దండి లీల, గురిజాల శశికల, రాపాక సోమయ్య , మహేశ్వరపు నరేందర్ రెడ్డి, ఉదయశ్రీ ప్రభాకర్, చింతల కమల, కదుదుల సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిపల్లెలో ఉచిత ఆరోగ్య శిబిరం



**వరంగల్ వాయిస్, పరకాల :** రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో కామారెడ్డిపల్లె గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ఉచిత సంచార వాహన వైద్య సేవల ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి ప్రారంభించి వృద్ధులకు వైద్య సేవలు అందించారు. చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎంపవర్ మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహాకారంతో వయోవృద్ధులకు సేవలందించాలనే లక్ష్యంతో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వృద్ధులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి (121) మందికి ఉచితంగా మందులు అందించటం జరిగిందని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో హనుమకొండ రెడ్ క్రాస్ డాక్టర్లు డా.జి.కిషన్ రావు, డా. మొహమ్మద్ తహర్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, గంగాధర్, పవన్, రమేష్, రాజు, గ్రామస్తులు కాసగాని రాజ్ కుమార్, కొమ్మిడి మహేందర్ రెడ్డి, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రజల నుండి స్వీకరించిన గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ లోని ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో పాటు అదనపు కలెక్టర్ లోకల్ బాడీ లెనిన్ వత్సల్ టోప్పో , అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ గార్లు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. నేడు నిర్వహించిన గ్రీవెన్స్ లో (113 ) దరఖాస్తులు వివిధ సమస్యలపై వచ్చాయి. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు ఎండర్స్ చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ లో సీఈఓ నర్మద, జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

## రైతు భరోసాను ఖాతాలో జమ చేయాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** వానకాలం పంటలకు సంబంధించిన రైతు భరోసా పథకాన్ని జూన్ నెలలో రైతు ఖాతాలో జమ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును జిల్లా రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికేల కిషన్ రావు ప్రభుత్వాన్ని కోరారు. మృగశిర కార్తె రావడం వల్ల రైతులకు పంటలకు సంబంధించిన విత్తనాలు గానీ, ఎరువులు గాని తెచ్చుకోవడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉండే ప్రభుత్వం కాబట్టి, రైతు భరోసా పథకాన్ని రైతులకు ముందుగానే విడుదల చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి రైతుల పక్షాన కోరారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల సుందరయ్య నగర్, ఆర్టీసీ కాలనీలో ఎక్సైజ్ సీఐ జి.చిరంజీవి ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. గుడుంబా తాగడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి ఇక నుంచి ఎవరైనా సారాయి జోలికి వెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెండు కేసులు నమోదు చేయడం జరిగింది. 700 లీటర్ల బెల్లం పానకం అక్కడే ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు జి.మౌనిక, ఆర్.కిరీటి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా యూరో కిడ్స్ ప్రీ స్కూల్ ప్రారంభం

## సకల సౌకర్యాలతో బోధన






**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని ఇందిరానగర్ కనకదుర్గ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన యూరో కిడ్స్ ప్రీ స్కూల్ ను ఎన్ఎస్ఆర్ గ్రూప్స్ అధినేత ఎన్.సంపత్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. పాఠశాల నిర్వాహకులు పి.చైతన్య, బి.శైలాకర్ ఈ స్కూల్ లో ప్లే గ్రూప్, నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ తరగతులను ఏర్పాటు చేశారు. చిన్నపిల్లలను అన్ని విధాల తీర్చిదిద్దేందుకు రెండంతస్తుల భవనంలో సకల సౌకర్యాలను కల్పించారు. యూరో కిడ్స్ ప్రీ స్కూల్ ప్రారంభ వేడుకల్లో ప్రముఖ వైద్యులు డాక్టర్ శేషు మాధవ్, డాక్టర్ కందగట్ల నరహరి, డాక్టర్ దుర్గేష్, ప్రముఖ జర్నలిస్టు, వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, ఇస్సిపేట మాజీ సర్పంచ్ బెజ్జూరి రాఘవులు, ఎర్రబెల్లి రవీందర్ రావు, కర్ణాకర్ రెడ్డి, మాడిశెట్టి జీవన్ కుమార్, బొమ్మకంటి మధుకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అతిథులను చైతన్య, శైలాకర్లు ఆత్మీయంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ పాఠశాల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## కుటుంబ సభ్యులు మందలించడంతో వ్యక్తి ఆత్మహత్య




**వరంగల్ వాయిస్, నడికూడ :** నడికూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన సాంబ రెడ్డి (59) సోమవారం మార్త స్వామి వ్యవసాయ బావి వద్ద ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడి భార్య సులోచన తెలిపిన వివరాల ప్రకారం సాంబరెడ్డి గత కొన్ని రోజుల నుంచి మద్యానికి బానిసై ఆయన ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టకపోవడంతో ఆదివారం కుటుంబ సభ్యులు మందలించడంతో సోమవారం ఉదయం ఇంట్లో నుంచి ఎటో వెళ్లిపోయి మధ్యాహ్నం మార్త స్వామి వ్యవసాయ భూమిలో చెట్టుకు తన లుంగితో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించి తన భర్త మృతిపై ఎటువంటి అనుమానం లేదని తెలిపినట్లు పరకాల పోలీసులు తెలిపారు.

# ఫిల్మ్ సిటీతో అనుబంధం చెప్పలేనిది

## రామోజీని తలచుకున్న నటుడు విజయ్ సేతుపతి






ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు ఇక లేరన్న వార్త విని ఎంతో బాధపడినట్లు హీరో విజయ్ సేతుపతి తెలిపారు. తన తాజా చిత్రం 'మహారాజ' ప్రమోషన్‌లో భాగంగా హైదరాబాద్ వచ్చిన ఆయన.. రామోజీ ఫిల్మ్‌సిటీతో తనకు ఎంతో అనుబంధముందని చెప్పారు. 'హైదరాబాద్‌తో కంటే రామోజీ ఫిల్మ్‌సిటీతోనే నాకు జ్ఞాపకాలు ఉన్నాయి. 2005లో ధనుష్ సినిమా కోసం తొలిసారి ఫిల్మ్‌సిటీకి వెళ్లాను. అది చూశాక ఒక్క వ్యక్తి ఇంత సాధించగలడా అనిపించింది. సినిమాకు సంబంధించి ఏం కావాలో అవన్నీ ఫిల్మ్‌సిటీలో కనిపించడం చూసి ఆశ్చర్యపోయాను. ఎన్నో సంవత్సరాలుగా ఎంతోమంది దర్శకులు మంచి సినిమాలు తీస్తున్నారంటే అందులోని సదుపాయాలే కారణం. రామోజీరావు విజన్‌కు ఫిల్మ్‌సిటీనే నిదర్శనం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా' అని తెలిపారు. 'రామోజీరావు సినీ పరిశ్రమకు గొప్ప సేవలందించారు. అక్షరానికి కొత్త శక్తినిచ్చారు. తెలుగు సినిమా ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని రామోజీ ఫిల్మ్‌సిటీని నంబర్ వన్‌గా తీర్చిదిద్దారు. ఆయన మరణం సినీ పరిశ్రమకు తీరని లోటు' అని నిర్మాత ఎన్వీ ప్రసాద్ అన్నారు.




# అమెరికాలో విజయ్ సందడి



టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ అమెరికాలో సందడి చేశారు. ఈ యంగ్ హీరోకు అంతర్జాతీయ స్థాయిలో అభిమానులున్న సంగతి తెలిసిందే. అమెరికన్ తెలుగు అసోసియేషన్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్నారు. విజయ్ ను చూసిన అక్కడి అభిమానులు సెల్ఫీల కోసం ఎగబడ్డారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 'అమెరికా లో విజయ్ క్రేజ్' అంటూ నెటిజన్లు వాటిని షేర్ చేస్తున్నారు. ప్రస్తుతం విజయ్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీవలే 'ఫ్యామిలీ స్టార్'తో పలకరించిన ఆయన త్వరలోనే మూడు సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా ఓ చిత్రం తెరకెక్కుతోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రానున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఇందులో విజయ్ (÷ఎతితీజా ఆ।ల।సజీనీనిటజీ) గూఢచారి పాత్రలో కనిపించనున్నాడు. అలాగే రవికిరణ్ కోలా డైరెక్షన్‌లో ఓ పాన్ ఇండియా సినిమా చేస్తున్నారు. వీటితో పాటు రాహుల్ సంకృత్యాన్‌తో ఓ భారీ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారు. 1854 నుంచి 1873 మధ్య సాగిన కథగా ఇది రానుంది.




# చంద్ర బాబుకు విషెస్ చెప్పిన సుధీర్ బాబు

నారా చంద్రబాబు నాయుడును మహేష్ బాబు బావమరిది, నటుడు సుధీర్ బాబు కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ బాబు బావ, గుంటూరు మాజీ పార్లమెంటు సభ్యుడు గల్లా జయదేవ్ తన తోడల్లుడు అయిన సుధీర్ బాబుని తీసుకొని చంద్రబాబు దగ్గరికి వెళ్లి అతన్ని పరిచయం చేసినట్టుగా తెలుస్తోంది. ఈనేపథ్యంలో చంద్రబాబు సుధీర్ బాబుని భుజం తట్టి సరదాగా నవ్వుతూ కొన్ని నిముషాలు మాట్లాడారు. గల్లా జయదేవ్ తెలుగుదేశం పార్టీ తరపున గుంటూరు నియోజకవర్గం నుండి గత ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు, కానీ మొన్న జరిగిన ఎన్నికల్లో మాత్రం అతడు నిలుచోలేదు. రాజకీయాల నుండి కొంత కాలంపాటు విరామం తీసుకుంటున్నట్టుగా అయన ప్రకటించిన సంగతి తెలిసిందే. తాను పోటీ చెయ్యకపోయినా, తెలుగు దేశం పార్టీ సభ్యుడిగా చంద్రబాబుకి సన్నిహితంగా ఉంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు తన తోడల్లుడు సుధీర్ బాబు ని చంద్రబాబుకి పరిచయం చేశారు గల్లా జయదేవ్. ఈ సందర్భంగా సుబ్రమణ్యా స్వామి విగ్రహాన్ని చంద్రబాబుకి బహుకరించారు సుధీర్ బాబు. తన రాబోయే చిత్రం 'హరోం హర' లో సుధీర్ బాబు సుబ్రహ్మణ్యం పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ట్రైలర్ కూడా ఈమధ్యనే విడుదలైంది, ఆసక్తికరంగా కూడా వుంది. ఈ సినిమా ఈనెల 14న విడుదలవుతోంది.



# బాలకృష్ణ, బోయపాటి కాంబినేషన్



ఇండస్ట్రీలో కొన్ని కాంబినేషన్స్‌కు ప్రత్యేక అభిమానులుంటారు. అలాంటి వాటిలో ఒకటి బాలకృష్ణ– బోయపాటిల కాంబో. వీళ్లిద్దరి సినిమా వస్తుందంటే మాస్ ప్రేక్షకులకు పండగే. గతంలో వీళ్లిద్దరు కలిసి చేసిన 'సింహ', 'లెజెండ్', 'అఖండ'.. మూడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు నాలుగోసారి ఈ మాస్ కాంబో రిపీట్ కానుంది. బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో ఆయనకు విషెస్ వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో బోయపాటితో సినిమాను అధికారికంగా ప్రకటించారు. 14రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట దీని నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రానికి బాలయ్య కూతురు తేజస్విని కూడా నిర్మాతగా వ్యవహరించడం గమనార్హం. 2021లో ప్రేక్షకుల ముందుకొచ్చిన 'అఖండ' బాలయ్య కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌ల జాబితాలో చేరింది. దీనికి సీక్వెల్ ఉంటుందని బోయపాటి గతంలో చెప్పిన విషయం తెలిసిందే. 'అఖండ'నా లేదంటే కొత్త సినిమానా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఇటీవల ఈ సీక్వెల్ గురించి బోయపాటి మాట్లాడుతూ.. ఎన్నికల హడావిడి పూర్తయ్యాక 'అఖండ2' పై అధికారిక ప్రకటన ఉంటుంది. 'అఖండ'లో పసిబిడ్డ.. ప్రకృతి.. పరమాత్మ.. కాన్సెప్ట్‌లనే చూపించాం. దీని సీక్వెల్‌లోనూ సమాజానికి కావాల్సిన ఓ మంచి విషయం ఉంటుంది. దైవత్వం మనందరిలో ఒక భాగం. దాన్ని తెరపై చూపిస్తే ప్రేక్షకులు ఆదరిస్తారు' అని తెలిపారు. ఇప్పుడు ఎన్నికల హడావిడంతా అయిపోయింది కాబట్టి దీని గురించే ప్రకటన చేశారా అని సినీ ప్రియులు భావిస్తున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ బాబీ దర్శకత్వంలో ఓ ప్రాజెక్ట్ చేస్తోన్న సంగతి తెలిసిందే. నేడు ఆయన బర్త్‌డే సందర్భంగా గ్లింప్స్‌ను విడుదల చేసి విషెస్ చెప్పింది. అందులో బాలయ్య మాస్ లుక్‌లో ఉన్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.



# ఆక్రమణలు తొలగించండి

## కలెక్టర్‌కు జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ వినతి

## చర్యలకు ఆదేశించిన సిక్తా పట్నాయక్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా కాజీపేట దర్గా శివారులోని సర్వే నంబర్ 27లోని కాకతీయ జర్నలిస్టు కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి ప్రభుత్వం కేటాయించిన 4.20 ఎకరాల భూమిలో ఆక్రమణలు తొలగించి స్థలాన్ని పరిరక్షించేలా చర్యలు చేపట్టాలని సైసైటీ సభ్యులు సోమవారం గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వెంటనే స్పందించిన కలెక్టర్ జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలంటూ హనుమకొండ ఆర్డీవో, కాజీపేట తహసీల్దార్‌ను ఆమె ఆదేశించారు. జర్నలిస్టులకు 2009లో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో కొందరు రెవెన్యూ ఉద్యోగులు అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని, దీనిని అరికట్టాలని వారు కలెక్టర్ సిక్తాపట్నాయక్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్‌జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని పరిరక్షిస్తామని స్పష్టం చేశారు. వెంటనే హనుమకొండ ఆర్డీవో, కాజీపేట తహసీల్దార్‌తో సర్వే నంబర్ 27లో జాయింట్ సర్వే చేయించాలని ఆమె రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అక్రమ నిర్మాణాలుంటే తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాకతీయ జర్నలిస్టు కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు ఎం.రాజేంద్రప్రసాద్, కార్యదర్శి సీహెచ్ సోమనరయ్య, ఉపాధ్యక్షుడు వి.రమేశ్‌బాబు, డైరెక్టర్ బి.దయాసాగర్‌తో పాటు సభ్యులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

### ప్రజావాణి 111 దరఖాస్తులు..

సోమవారం కలేక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలలనుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొత్తం 111 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మునిసిపల్ శాఖకు 17, భూ సర్వేపై రెండు, డీఈఓకు ఐదు, మెడికల్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ కు రెండు, జిల్లా పంచాయతీరాజ్ కు మూడు, ఎస్సీ డెవలప్మెంట్ పై ఒకటి, ఆర్డీఓపై ఆరు, ఎంజీఎం సూపరింటెండ్ పై మూడు, ధర్మసాగర్, కాజీపేట తహశిల్ కర్యాలయాలపై ఐదు చొప్పున, రెసిడెన్షియల్ ఆరీఓపై రెండు దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి, డీఆర్ఓ వైవీ గణేష్, డీఆర్డీఓ పీడీ నాగ పద్మజ తో కలిసి దరఖాస్తుల స్వీకరించారు.

# బల్దియా గ్రీవెన్స్‌లో 58 వినతులు

## స్వీకరించిన అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ విభాగాలకు చెందిన 58 వినతులు వచ్చాయి. బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఇంజనీరింగ్ విభాగంలో 22, హెల్త్-సానిటేషన్ విభాగంలో ఆరు, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) కు రెండు, టౌన్ ప్లానింగ్ విభాగంలో 28 దరఖాస్తులు అందాయి. వీటి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ కృష్ణారావు, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, హెచ్ ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

## ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలి

## రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నరసింహ, జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంతోపాటు, ప్రతి ఒక్కరికీ ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలి జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నరసింహ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా ఎన్.హెచ్.ఎం. ఆల్ క్యాడర్స్ సమావేశం అత్మారం ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సూతరి రాములు అధ్యక్షత వహించారు. అనంతరం జగిత్యాల జిల్లా నూతన కమిటీని రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎల్.సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా నిర్వహించారు. జాతీయ ఆరోగ్య మీషన్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా ప్రెసిడెంట్ బాలె పద్మ, ప్రధాన కార్యదర్శిగా సింగం మాధురి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు వేణు, ప్రధాన కార్యదర్శి కడారి రాములు, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మకురం, రెండో ఏఎన్ ఎం రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మధురిమ, సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్నె సురేష్, ఎన్ హెచ్ ఎం జగిత్యాల జిల్లా ఇంచార్జి వెన్నె మహేష్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఎల్.సురేష్ నాయక్, పబ్లిక్ హెల్త్ మేనేజర్ ముక్కెర అనితా, జగిత్యాల జిల్లా ఆల్ ఉద్యోగులు పద్మ, అనురాధ, మాధురి, వంశి క్రిష్ణ, జ్యోతి, విజయ, తిర్మలేశ్, విజయ, స్వర్ణ, సోనీ, రాధిక పాల్గొన్నారు.





# చెరువులో వింత ఘటన

## అనుమానాస్పద స్థితిలో నీటిలో తేలిన వ్యక్తి

## అవాక్కైన జనం



**వరంగల్ వాయిస్, కేయూ :** నగరంలోని రెండో డివిజన్ రెడ్డిపురం కోవెలకుంటలో సోమవారం వింత ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఓ వ్యక్తి ఉదయం ఏడు గంటల నుంచి 12 గంటల వరకు నీటిలోనే తేలియాడుతూ ఉండడాన్ని గమనించిన స్థానికులు కేయూ పోలీసులకు, 108 సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది, పోలీసులు స్థానికుల సహాయంతో ఆ వ్యక్తి మృతి చెంది ఉన్నాడనే కోణంతో ఒకరి చేతిని మరొకరు పట్టుకొని బయటికి తీసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో అతను బతికి ఉండడం గమనించి ఒక్కసారిగా అవాక్కయ్యారు. అతనిని చెరువునుంచి బయటకు తీసుకొచ్చారు. కాగా సదరు వ్యక్తి నెల్లూరు జిల్లా కావలికి చెందిన వాడిగా గుర్తించారు. పోలీసులు, 108 సిబ్బంది సమయం వృథా చేయడంతో కేయూ పోలీసులు సదరు వ్యక్తిని పోలీస్ స్టేషన్ కు తరలించి మందలించినట్లు సమాచారం.

# భగీరథ నల్లా కనెక్షన్లపై ఇంటింటి సర్వే

## పారదర్శకంగా నిర్వహించాలంటూ కలెక్టర్ ప్రావీణ్య ఆదేశం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ లపై ఇంటింటి సర్వే పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఎన్ ఐటీ దర్గా రోడ్ లోని డీఆర్డీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మొబైల్ అప్లికేషన్ శిక్షణా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల జీవన్ మిషన్ ద్వారా సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాల మేరకు తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తుందని వివరించారు. ప్రస్తుతం అందిస్తున్న మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరిపోతుందా..? అధికంగా అవసమనముందా? అనే విషయాలు తెలుసుకునేందుకు సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాలలో ఎంపీడీఓలు, ఏపీఓలు, ఏపీఎంలు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు, ఈజీఎస్, సీసీ ఐకేపీలను సర్వే అధికారులుగా నియమించడం జరిగిందన్నారు. జిల్లా మొత్తం 625 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చామని, 323 జీపీల్లో సుమారు 1,23,894 ఇళ్లలో సర్వే నిర్వహించనున్నారు. ఈ సర్వే ద్వారా జిల్లాలో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఎన్ని, వాటిలో నీరు వస్తుందా? లేదా అనే వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని, సిబ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి నల్లా కనెక్షన్లు చెక్ చేసి కుటుంబ సభ్యుల వివరాలు మొబైల్ యాప్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతీ ఆపరేటర్ రోజుకు 25 నుంచి 50 వరకు అప్లికేషన్లు,10 రోజుల్లో పూర్తి చేయాలని, ఈ సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా నుంచి మొబైల్ అప్లికేషన్ పై హైదారాబాద్ లో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లచే ప్రొజెక్టర్ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మొబైల్ అప్లికేషన్ పై వివరించి, సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈ, ఇంచార్జి డీపీఓ రామిరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ వెంకట రమణ రెడ్డి, ఎంపిఓ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ రోటావేటర్‌లో పడి బాలుడి మృతి



**వరంగల్ వాయిస్, నల్లబెల్లి:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని గోవిందాపురంలో ట్రాక్టర్ రోటావేటర్?లో పడి ఓ బాలుడు మృతి చెందాడు. ఈ విషాద ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నల్లబెల్లి మండలం గోవిందాపురం శివారు లైన్ తండాకు చెందిన గుగులోతు ఏసు, రాజు దంపతుల కుమారుడు బాలు తల్లిదండ్రులతో కలిసి సోమవారం పొలం వద్దకు వెళ్లారు. బాలు తండ్రి పత్తి విత్తనాలు నాటేందుకు రోటావేటర్?తో పొలం చదును చేస్తున్నారు. తండ్రి రాజుకు మంచినీళ్లు అందించిన బాలుడు ట్రాక్టర్?పైన కూర్చున్నారు. మంచి నీరు తాగిన తండ్రి మళ్లీ ట్రాక్టర్?నడుపుతుండగా బాలుడు ప్రమాదవశాత్తు రోటావేటర్?లో పడిపోయారు. గమనించిన రాజు ట్రాక్టర్ ఆపి చూసే సరికి బాలుడు రోటావేటర్?లో పడి నుజ్జు నుజ్జు అయ్యారు. ఇంకో రెండు రోజులు అయితే పాఠశాలకు వెళ్లే తన కుమారుడు కళ్ల ముందే తిరిగిరాని లోకాలకు వెళ్లాడని కన్నీటి పర్యాంతమయ్యారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com